17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 10 మే 2024 | పేజీలు 10

## మీడియా మిత్రులపై దాడులు హేయం

### జగన్ స్వార్థానికి అన్ని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశాడు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం తెదేపా అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్‌లు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కవరేజ్ కోసం వెళ్లిన ఈనాడు మీడియా విలేకరిపై ముఖ్యమంత్రి సమక్షంలో వైసీపీ గుండాలు దాడులు చేసినా పట్టించుకోలేదని, ఇలాంటి దాడులను ముఖ్యమంత్రి ఎలా సమర్థిస్తారో అర్థం కావడం లేదని ఇప్పటి వరకు కళ్యాణదుర్గం ప్రాంతంలో ఇలాంటివి జరగలేదని ఇప్పుడు జరుగుతున్నాయి అంటే వైసీపీ నాయకులు ఎంతటికైనా తెగిస్తారని అర్థం అవుతోంది. ఇప్పటికైనా ఎన్నికల కమీషన్ వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. బీటీ ప్రాజెక్టుకు నీటిని తరలించే కాలువ పనులు ఆపించింది రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, పనులు జరుగుతున్న బీటీపీ ప్రాజెక్టును నిలిపివేయాలని ప్రభుత్వానికి లేఖ రాసి ఈ ప్రాంత ప్రజలకు

మిగతా 3లో

# జన సునామీగా కళ్యాణదుర్గం



### కళ్యాణదుర్గం సిద్ధమా! అంటూ జగన్ పిలుపు

- మీ కుటుంబానికి లబ్ధి చేకూరింటే తమ ప్రభుత్వానికి అండగా నిలవండి
- జగన్ కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయి
- చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ మాయమవుతాయి
- మేనిఫెస్టో ఆధారంగా 59 నెలలుగా రాష్ట్రంలో పాలన
- కళ్యాణదుర్గం సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎండ తీవ్రతను లెక్కచేయకుండా ప్రేమాను రాగాలు ఆప్యాయతలు చూపుతున్న అక్క చెల్లెమ్మలకు ప్రతి అవ్వకు ప్రతి తాతకు స్నేహితుడికి మీ బిడ్డ మీ జగన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రానున్నది కేవలం ఎన్నికలు మాత్రమే కాదని మహా కురు క్షేత్ర సంగ్రామమని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకునేది ఎంపీలను ఎమ్మెల్యేలను కాదని రానున్న ఐదేళ్ల కాలంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన భవిష్యత్తును అనే అంశాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగించే ఎన్నికలని గుర్తు చేశారు. జగన్ కు ఓటు వేస్తే పథకాల కొనసాగింపు

04

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కళ్యాణదుర్గం పర్యటన అత్యంత విజయవంతంగా కొనసాగింది. కళ్యాణ్ దుర్గం సిద్ధమా అని సీఎం జగన్ అనడంతో ఒక్కసారిగా ప్రజలు ఆయనకు సిద్ధం అంటూ ఉగ్రూతలూగించారు.

- అవినీతి మరకలు అంటుకున్న ఉషశ్రీ చరణ్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత...
- సహకరించని ద్వితీయ శ్రేణి వైసిపి నాయకత్వం...
- కళ్యాణదుర్గంలో జరిగిన అవినీతిని కథలు కథలుగా చెప్పుకుంటున్న జనం..



# పెనుకొండకు పెనుగండం..!

### కియా పరిశ్రమకే ప్రమాదం.. అవినీతి మంత్రిని ఇంటికి సాగనంపుతామని టిడిపి ప్రచారం...

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఉషశ్రీ చరణ్ చుట్టూ అలుముకున్న అవినీతి మరకలను తుడిచి వేసుకోకుండానే పెనుగొండ నియోజకవర్గానికి పలాయనం చిత్తగించారు. దీంతో కళ్యాణదుర్గం ప్రజల చిత్కారం.. పెనుగొండలో సత్కారం అవుతుందా అంటూ ప్రతిపక్షాలు ఉషశ్రీ చరణ్ ను దుయ్యబడుతున్నాయి.

04

విజయవాడ సెంట్రల్ డెస్క్

"కియా పరిశ్రమ ద్వారా భారతదేశంలోనే పెనుకొండ పేరు మార్మోగింది. అలాంటి నియోజకవర్గానికి మంత్రి ఉషశ్రీ చరణ్ పెనుగండంగా దాపురిస్తారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడంలో వైసిపి విఫలమవుతోంది. అందుకు కారణాలు లేకపోలేదు."




# వైసిపి అడ్డా.. తలుపుల

### గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ కి ఘన స్వాగతం

### తలుపులలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రోడ్ షో

### భారీగా తరలివచ్చిన వైసిపి నాయకులు

**తలుపుల, మేజర్ న్యూస్ :** మండుతున్న ఎండను సైతం తట్టుకొని ర్యాలీ లో పాల్గొన్న వేలాది మంది నాపై చూపి స్తున్న అభిమానానికి నేను మీకు ఎల్లవేళలా కృతజ్ఞుడిగా ఉంటానని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. గురువారం మండలం కేంద్రంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వేల మంది జనాభాతో నిర్వహించిన భారీ ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జూన్ 4 న కౌంటింగ్ మొదలవగానే వైఎస్ ఆర్సిపి అడ్డాగా పిల వడే తలుపుల మండలంలో 5000 మెజా రిటీ రావాలన్నారు. మండలంలోని ప్రతి గడపకు రావాలని ఉందని, సమయం లేక రాలేకపోయానన్నారు. అందుకే మీ ఆశీస్సులు కోసం వచ్చాను.

మిగతా 4లో



# పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదును పరిశీలించిన ఆర్ఓ కేతన్ గార్గ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ గురువారం పరిశీలించారు. నిన్నటి రోజు 5గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదుకు సంబంధించి 49 మంది ఎన్నికల సిబ్బంది తమ ఓటును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఇప్పటిదాకా 2109 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు సద్వినియోగం చేసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా మెటీరియల్ మేనేజ్మెంట్ స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేశారు. అక్కడ భద్రపరిచిన ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. పార్లమెంట్ కు సంబంధించి రెండు బ్యాలెట్ యూనిట్లు ఉండటం వలన పోలింగ్ కంపార్ట్మెంట్ సైజు పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల డిటి మునీంద్ర పాల్గొన్నారు.

## పాలీసెట్ ఎంట్రెన్స్‌లో జిల్లా టాప్ ర్యాంక్ సాధించిన ప్రసాద్ విద్యాసంస్థల విద్యార్థి షణ్ముఖ శర్మ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



తాజాగా విడుదలైన పాలిసెట్ 2024 పరీక్షా ఫలితాల్లో ప్రసాద్ స్కూల్స్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మ్యాథమెటిక్స్ లో 50/50 మార్కులు సాధించగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ 51వ ర్యాంక్, అనంతపురం జిల్లా ఫస్ట్ ర్యాంక్ షణ్ముఖ శర్మ సాధించారు. ఈ సందర్భంగా ప్రసాద్ విద్యాసంస్థల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి షణ్ముఖ శర్మకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రశంసించారు.

## జూన్ 4న ఎవరు తొడకొడతారో.. ఎవరు మీసం తిప్పుతారో చూద్దాం



అప్పటి వరకు కార్యకర్తలెవరూ ఆవేశాలకు లోను కావద్దు

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు

08

## కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో విశేష పూజలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని హెచ్ఎల్సీ కాలనీ లోని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆల యంలో విశేష పూజలను నిర్వహిం చారు. అమావాస్యను పురస్కరించు కొని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం వలి స్వామి ఆశ్రమంలో అమావాస్య దీపాలను మహిళలు వెలిగించారు. అమ్మవారికి మహా మంగళహారతి నివేదన చేశారు. కార్యక్రమంలో విజయకుమార్, జయచంద్ర రెడ్డి, చంద్రశేఖర్ బాబు, కిషోర్ బాబు,ఆనంద్, కొండారెడ్డి, లక్ష్మి, వసంతి, లతా, రాణి తదితరులు పాల్గొన్నారు

## జగన్‌ను మరోసారి సీఎంను చేసుకుందాం

### రజక సంఘాల పోరాట సమితి కో కన్వీనర్ హనుమన్న



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రజక విద్య ఎస్సీ సాధన సమితి ప్రధాన కార్యదర్శి, రజక సంఘాల పోరాట సమితి కోకన్వీనర్ న్యాయవాది హనుమన్న పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని గుల్జార్‌పేటలోని తన వ్యక్తిగత కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు, కాంట్రాక్ట్‌లో సైతం రిజర్వేషన్లు కల్పించి అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడు రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తానని 40 ఏళ్లుగా నమ్మించి మోసం చేసి ఓట్లు వేయించుకుంటున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు కూటమితో వస్తున్న చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. బీసీల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న సీఎం జగన్‌కు పట్టం కడదామన్నారు. కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు హరికృష్ణ, నాయకులు శివానంద, సుధాకర్, కంసలి శివ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం.. న్యాయవాదులకు జనసేన లాయర్ జయరామిరెడ్డి విజ్ఞప్తి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అంబిక లక్ష్మీనారా యణలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన కూటమి అభ్యర్థుల తరఫున విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక కోర్ట్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో ప్రముఖ న్యాయవాదుల్ని కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైసిపి నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోడిపల్లి గ్రామపంచాయతీ విభూతిపల్లెలో గురువారం నాడు గ్రామ సర్పంచ్ మంజునాథ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు విన్నవించారు. ప్రతి ఒక్కరు జగనన్న చేసిన మేలు గుర్తుంచుకొని ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ లకు ఓటు వేసి అధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మాతృ, శిశు మరణాలు జరిగితే

## కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ పి. యుగంధర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విధిగా గర్భస్థ పరీక్షలు నిర్వహించాలని, మాతృ శిశు మరణాలు అరికట్టడానికి ప్రస్తుతం అమలులో ఉన్న గర్భస్థ పరీక్షలు ఉపయోగపడతాయని, మాతృ శిశు మరణాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇమ్యులైజేషన్ అధికారి డాక్టర్ పి. యుగంధర్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఐఓ డాక్టర్ పి. యుగంధర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భవతుల మాత శిశు సంరక్షణ కార్డులను పరిశీలించి, గర్భవతులకు అందించే ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలతో సమావేశం నిర్వహించి ఆడ, మగ ఇద్దరూ సమానమని, లింగ వివక్షత సరియైన విధానం కాదని, అబార్షన్లు చేసుకున్న, వాటిని ప్రోత్సహించిన అలాంటివారు శిక్షార్హులనీ గుర్తు చేశారు. మాతృ శిశు మరణాలు అరికట్టడానికి గర్భస్థ పరీక్షలు ఎంతగానో తోడ్పడుతాయని అవగాహన కల్పించారు. ప్రతి గర్భవతి రక్తహీనత నిర్మూలనలో భాగంగా ఐరన్, సోలిక్ యాసిడ్ మాత్రలు ప్రతిరోజు వేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు అందించే ఇంటి వద్దకే పౌష్టికాహారం కిట్లను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎంపిహెచ్ఈ ఓసి శ్రీరాములు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.



### పోలింగ్ కేంద్రాలను

## తనిఖీ చేసిన ఎంసిసి అధికారి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ మరియు రిటర్నింగ్ ఆఫీసర్, 149 ఎ/సి ఉరవకొండ వారి ఆదేశాల మేరకు గురువారం సాదారణ ఎన్నికలు -2024 నిర్వహణలో భాగంగా బెలుగుప్ప మండలంలోని శ్రీరంగాపురం, బూదివర్తి, గుండ్ల పల్లి, యలగల వంక, నరసాపురం, రమనేపల్లి గ్రామ పంచాయతీల లోని పోలింగ్ కేంద్రాలను (181, 182, 184, 206, 207, 203, 202, 204, 205) తనిఖీ చేయడం జరిగింది. ఈ పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ సరఫరా, మరుగు దొడ్లలో నీటి వసతి, త్రాగు నీరు, ర్యాంపు తదితర సౌకర్యాలను సంబంధింత బియల్ఓల ద్వారా వివరములు అడిగి తెలుసుకొని వాటిని పరిశీలించిన ఎంపిడివో అనంతరం మాట్లాడుతూ ఈ పోలింగ్ కేంద్రాలు సీసీ కెమెరాలు అమర్చడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో/యంసిసి అధికారి సుబ్బ రాజు, పోలీస్ కానిస్టేబుల్ రామాంజనేయులు, వీడియో గ్రాఫర్ సత్యనారా యణ, పంచా యతి సెక్రటరీ అశోక్, బియల్ ఓలు రామ్మోహన్, రుద్రాంబిక, నాగార్జున, ఉమాశంకర్, రాజు తదితరులు పాల్గొనడం జరిగినది.

## సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి సేవలు అద్భుతం



**హిందూపురం మేజర్ న్యూస్ :** సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి సేవలు చాలా అద్భుతంగా ఉన్నట్లు పట్టణ ప్రజలు పేర్కొంటు న్నారు, ఓ ప్రక్క ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు మరో ప్రక్క సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తున్నారు ఇందులో భాగంగానే ప్రతి ఏడాది తో పాటు ఈ ఏడాది వేసవి కాలం మూడు నెలలు పాటు పట్టణంలో రద్దీగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు దాహం తీరుస్తున్నారు, ప్రైవేట్ బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, నానెప్ప నగర్, బ్యాంకుల వద్ద తదితర ప్రాంతాలలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేశారు, స్థానిక పట్టణవాసులతోపాటు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చేవారు తాగునీటి దాహం తీర్చుకొని సంతృప్తి చెందుతున్నారు, ఇదేవిధంగా సద్గురు యోగి నారాయణ భక్తుడు రవి తో పాటు స్వామి భక్తులు పలువురు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నానెప్ప నగర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రంలో గత 28 రోజులుగా రోజుకు ఒక్క జ్యూస్ పంపిణీ చేస్తున్నారు, పైనాపిల్, మ్యాంగో, ఆరంజి తదితర పళ్ళ రసంతో తయారుచేసిన జ్యూస్ ప్రజలకు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నా.



## అనంత క్రీడా గ్రామంలో బాలికల క్రికెట్ సెలక్షన్స్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంత క్రీడా గ్రామంలో గురు వారం వివిధ విభాగా లకు సంబంధించి బాలికల క్రికెట్ జట్ల ఎంపిక ప్రక్రియను నిర్వహించినట్లుఏడీసీఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు. అనంతపురం జిల్లా నల్లమూలల నుంచి 70 మంది క్రీడాకారిణిలు ఈ ఎంపికలో పాల్గొనగా సెలక్షన్ కమిటీ సభ్యులు గౌసియా బేగం, ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్ లు సీనియర్ ఉమెన్, అండర్ 23 ఉమెన్, అండర్ 19 ఉమెన్, అండర్ 15 బాలికల జట్ల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. కోచ్ లు కుమార్, మహేశ్వర్, రాజశేఖర్, ప్రవీణ్ లు ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఎంపికైన ప్లేయర్లు తుది ఫైనల్ సెలక్షన్ మ్యాచెస్ లో పాల్గొన్న అనంతరం కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామని ఎడిసిఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.



## వంద శాతం వ్యాధుల నిర్మూలనే వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యం

### జిల్లా వ్యాధి నివారణ కార్యక్రమాల అధికారి డాక్టర్ పి. యుగంధర్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అర్హత కలిగిన ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, వంద శాతం వ్యాధుల నియంత్రణ లక్ష్యానికి వైద్య ఆరోగ్యశాఖ చేరుకోవాలని జిల్లా వ్యాధి నివారణ కార్యక్రమాల అధికారి డాక్టర్ పి. యుగంధర్ తెలిపారు. పట్టణములోని సామాజిక ఆరోగ్య కేంద్రం లోని పిపి యూనిట్ ను డి ఐ ఓ డాక్టర్ పి. యుగంధర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మాత శిశు సంరక్షణ సేవలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రజలకు ఎలాంటి మాత శిశు సంరక్షణ సేవలు అందిస్తున్నారని ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. వాటికి సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందికి అవసరమైన సూచనల పట్ల అవగాహన కల్పించి, చిన్నారులకు అన్ని రకాలైన వ్యాధి నిరోధక టీకాలు వేయాలని ఆదేశించారు. జిల్లాలో మృతి మరణాలు, శిశు మరణాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పి పి యూనిట్ వైద్యాధికారులు డాక్టర్ వినీత, డాక్టర్ సాహితి, పాల్తూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ కుమారి, ఎంపిహెచ్ ఈఓ త్యాగరాజు, ఎం పి హెచ్ ఎస్ యశోద, ఆరోగ్య కార్యకర్తలు వాసు, సుధాకర్, ప్రసాద్ రావు,జిల్లా నుంచి డిపిహెచ్ ఎంవో ఇన్చార్జ్ హేమలత, ఆరోగ్య విద్యా బోధకులు సి. సుబ్రహ్మణ్యం, వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపిహెచ్ ఈఓ సి. శ్రీరాములు, ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# FORMAT C-1

(for candidate to publish in Newspapers ,TV)

## DECLARATION ABOUT CRIMINAL CASES

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme court in W.P.(Civil) No. 536 of 2011 (Public interest foundation & ors.Vs. Union of India & Anr.)**

Name and address of candidate: **G. LAKSHMINARAYANA, S/o Late G. Chalapathi, aged about 60 years, resident of D.No.: 9-1-58-30, Panduranga Nagar, Hindupur Town, erstwhile District of Anantapuram, now Sri Sathya Sai District, A.P.**

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **HOUSE OF PEOPLE GENERAL ELECTIONS FOR THE STATE OF ANDHRAPRADESH**

Name of Constituency : **19-ANANTAPURAM PARLIAMENTARY CONSTITUENCY**

I **G. LAKSHMINARAYANA** (Name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| Sl. No | (A). Pending Criminal Cases | | | |
|---|---|---|---|---|
| | **Name of Court** | **Case No. and Dated** | **Status of Case(S)** | **Section(s) of Acts Concerned and brief description of offence(s)** |
| 1 | Not applicable | Cr.No.208/2023 of Hindupur Rural P.S | Pending investigation | Sections 143, 341, 188 R/W 34 IPC |
| 2 | Not applicable | Cr.No.223/2023 of Hindupur II | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 3 | Not applicable | Cr.No.247/2023 of Kadiri Town P.S | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 4 | Not applicable | Cr.No.328/2023 of Hindupur-I Town P.S. | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 5 | Not applicable | Cr.No.339/2023 of Hindupur-I Town P.S | Pending investigation | Wrongful restraint. disobedience to order duly promulgated by public servant with common intention |
| 6 | Principal Junior Civil Judge cum Judicial Magistrate of First class, Hindupur | C.C.No. 1213/2022, | Posted to 04-07-2024 for summons | sections 341, 188 R/W 34 IPC and section 51(b) of DMA-2005 |
| 7 | Principal Junior Civil Judge cum Judicial Magistrate of First | C.C.No. 1172/2023 | Posted to 06-05-2024 for summons | sections 341, 353 R/W 34 IPC |
| 8 | Not applicable | Cr.No.17/2022 of Kadiri Town P.S. | Pending investigation | sections 341, 188 R/W 34 IPC |

| (B) Details About cases of conviction of criminal offences | | | |
|---|---|---|---|
| S.No. Date(s) | Name of Court & of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment imposed |
| N/A | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**Sd/- G. Lakshminarayana**
**CANDIDATE OF TELUGU DESAM PARTY,**
**19-ANANTAPURAM PARLIAMENTARY CONSTITUENCY**

## టీడీపీ అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన 5 కుటుంబాలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం ఎమ్ కొండాపురం గ్రామానికి చెందిన చాకలి పోతన్న, చాకలి సుజాతమ్మ, చాకలి పవన్ కుమార్ కురుబ బొమ్మేష్, బోయ మహేష్, బోయ హర్ష ల వైసీపీ కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగు దేశం పార్టీకి మద్దతుగా



తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## బీటెక్ ఫలితాలు విడుదల...

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాల యం అనంతపురము విశ్వవిద్యాల యం పరిధిలో ఏప్రెల్, మే నెలలో నిర్వహించిన బీ.టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్ పరీక్షకు



మొత్తం 14,263 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 13,944 మంది పాసయ్యారు. 97.76 శాతం వచ్చిందని, బాలికలు 6,414 మంది హాజరు కాగా 6,365 మంది పాస్ అయ్యారని, 99.24 శాతం వచ్చినదని, బాలురు 7,849 మంది హాజరు కాగా 7,579 మంది పాసయ్యారు. 96,56 శాతం వచ్చినదని, అదేవిధంగా బి .ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19) రెగ్యులర్, సప్లిమెంటరీ (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 2,492 విద్యార్థులు హాజరు కాగా 1958 మంది పాస్ అయ్యారని మొత్తం 78.57 శాతం వచ్చినదని, బాలికలు 1533 పరీక్షకు హాజరు కాగా 1347 మంది పాస్ అయ్యారని 87.87 శాతం వచ్చింది. బాలురు 959 మంది హాజరు కాగా 611 మంది పాస్ అయ్యారని, 63.71 శాతం వచ్చినదని డైరెక్టర్ అఫ్ ఎవాల్యు యేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ www.jntua.ac.in ను సంప్రధించాలని తెలిపారు.

## గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు పోషక విలువలతో కూడిన తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంగా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. గురువారం మండల



పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్రానికి హాజరైన 40 మంది గర్భవతులకు వైద్యాధికారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, బిపి తదితర పరీక్షలు జరిపి అవసరమైన మందులను అందజేశారు. గర్భవతులను సమావేశపరిచి వారికి విధిగా తీసుకోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించారు. సిహెచ్ఓ నాగరంగయ్య మాట్లాడుతూ గర్భిణీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సమయానికి అవసరమైన పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. తగినంత విశ్రాంతి తోపాటు నిత్యం వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని, డాక్టర్ల సలహాలు, సూచనలు తప్పక పాటించాలని తెలిపారు. కిల్కారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలకు వెసులుబాటు ఉందని, కాన్పులు ఇక్కడే చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు సునీత, జీనతున్నిసా, ఎల్ టి రాణి, ఫార్మసిస్ట్ మంగమ్మ, సి ఓ భగవాన్ దాస్, గర్భవతులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రులపై దాడులు హేయం

▸▸ మొదటి పేజీ తరువాయి

తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ద్రోహం చేశారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పనులు ఆపించినా కళ్యాణదుర్గం మంత్రి ఉష శ్రీచరణ్ కనీసం నోరు విప్పలేదు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి వైకాపా మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే తీవ్ర ద్రోహం చేశారన్నారు. కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బీటీ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్న జగన్ ఎప్పుడూ పట్టించుకోలేదు, మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్ మాట తప్పాడు మడమ తిప్పాడు, ఇవాల్టి సభలో జగన్ కనీసం బీటీపీ ప్రాజెక్ట్ పై మాట్లాడలేదు. ప్రాజెక్టుకు నీళ్లు తీసుకురావాలనే ఉద్దేశము జగన్ కు ఏ కోశానా లేదని, బీటీపీ ప్రాజెక్టు గురించి మాట్లాడకుండా కళ్యాణదుర్గం ప్రజలను జగన్ మరోసారి మోసం చేస్తున్నారన్నారు. నీటి ప్రాజెక్టు పూర్తయి కళ్యాణదుర్గానికి, రాయదుర్గానికి నీళ్లు రావాలంటే తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించుకోవాలి. కళ్యాణదుర్గంలో తెదేపా అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులను గెలిపించుకుంటే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలం అవుతాయి. కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాలకు న్యాయం చేయకుండా కేవలం మాటలు చెప్పి అన్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని, కేవలం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థులు అయిన కాలువ శ్రీనివాలు, అమిలినేని సురేంద్ర బాబు లను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తాడని ఈ ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదం, బీజేపీ వాల్ళ్ళ ఎక్కడా కూడా రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పలేదు. ఈ చేత కానీ ముఖ్యమంత్రి కూటమికి భయపడి తన ఓటమి కాయమని ఇలా ముస్లిం ల ఓట్లు చీల్చాలానుకోవడం చాలా దారుణం అన్నారు. ప్రజలకు ఏమి చేయాలో తెలియక ఏదో ఒకటి చెప్పాలని ఇలా మాట్లాడుతున్నాడు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ లను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.



# వైసిపి అడ్డా.. తలుపుల

▸▸ మొదటి పేజీ తరువాయి

నన్ను ఆశీర్వదించి ఆదరించాలని పిలుపుని చ్చారు. ఇంత పెద్ద ఎత్తున హాజరైన మీరందరూ మీతో పాటు మీ చుట్టుపక్కల వారందరూ ఓట్లు ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా ప్రోత్సహిం చాలని కోరారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవన లాంటి పథకాలు అందించే నవరత్నాల మేనిఫెస్టో రూపకర్త జగనన్నను రెండోసారి ముఖ్య మంత్రిని చేసుకుం దామన్నారు. సూపర్ సిక్స్, సూపర్ ఎయిట్ అంటూ అమలుకు వీలుకాని మేనిఫెస్టో తీసుకొచ్చి మోసకారి మాటలు చెబుతున్న చంద్రబాబు కూటమి సభ్యులకు బుద్ధి చెప్పాలన్నారు.రాష్ట్రాభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు ఒక ఓటు అసెంబ్లీకి పంపడానికి నాకు, మరో ఓటు పార్లమెంట్ అభ్యర్థి బోయే శాంతమ్మ కి వేసి అఖండ విజయం అందించాలని కోరు తున్నాను. కాగా ఎమ్మెల్యే అభ్యర్థికి మండల వైసీపీ నాయకులు క్రేన్ తో గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. సందర్భంగా అని బస్టాండ్ కూడలిలో ఉన్న శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ భాషా, హిందూపురం పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్, సీనియర్ నాయకులు కుల శేఖర్ రెడ్డి, వివేకా నంద రెడ్డి, సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సురేం ద్రరెడ్డి, కుర్లి శివారెడ్డి, మండల సర్పంచులు, ఎంపీపీలు స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెనుకొండకు పెనుగండం..

▸▸ మొదటి పేజీ తరువాయి

### కలసిరాని ద్వితీయ శ్రేణి నాయకత్వం...

పెనుగొండ నియోజకవర్గంలో ఎవరు చెప్పినా చెప్పకపోయినా.. మంత్రి ఉషశ్రీ చరణ్ కు వైసీపీలోని ద్వితీయ శ్రేణి నాయకత్వంలో మెజార్టీ వర్గం కలిసి రావడంలేదని ఆ పార్టీ వర్గాలే బాహాటంగా అంటున్నాయి. ఎన్నికల సమయంలో ఉన్నఫలంగా ఊడిపడడం ఒక కారణమైతే... ప్రజల్లో పట్టున్న ద్వితీయ శ్రేణి నాయకుల్లో కొందరిని కావాలని పక్కన పెట్టడం మరో కారణం. ఫలితంగా పెనుకొండ నియోజకవర్గం లో అనేక సంవత్సరాలుగా వేళ్ళునుకుపోయిన స్థానిక నాయకత్వం ఉషశ్రీ చరణ్ పట్ల చాప కింద నీరులా విముఖతను వ్యక్తం చేస్తోంది.

## కియా పరిశ్రమకే ప్రమాదం..

### అవినీతి మంత్రిని సాగనంపుదాం.. టిడిపి విస్తృత ప్రచారం..

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కియా పరిశ్రమను తీసుకొస్తే ఇప్పుడు ఉషశ్రీ చరణ్ వంటి అవినీతి మరకలు ఉన్న వ్యక్తి పెనుకొండ ఎమ్మెల్యే అయితే కియా పరిశ్రమకే ప్రమాదం.. అవినీతి మంత్రిని ఇంటికి సాగనంపు దామని టిడిపి సూపర్ సిక్స్ పథకాలకు ఎంత ప్రచారం కల్పిస్తుందో అంతకుమిం చి ఉషశ్రీ చరణ్ అవినీతిని ప్రచారం చేస్తోంది. ఇలాంటి వాటిని ఎప్పటిక ప్పుడు ఖండించి, తన సచీలత గురించి చెప్పుకోకపోవడం టిడిపికి మరింత బలాన్ని ఇచ్చింది. ఏదేమైనా శ్రీకృష్ణదేవ రాయలు ఏలిన పెనుకొండ నియోజక వర్గంలో రాజకీయ చైతన్యానికి ప్రతీకలైన ఓటర్లు ఏ తీర్పు ఇస్తారో వేచి చూడాల్సిందే.

### కథలు కథలుగా చెప్పుకుంటున్న కళ్యాణదుర్గం అవినీతి..

కళ్యాణదుర్గం నియోజకవర్గం నూతిమడుగు పరిధిలో మంత్రి ఉషశ్రీ చేసిన భూ కబ్జా ఇప్పుడు ఆమె మెడకు ఓటమి హారంగా మారబోతోందా..? దాదాపు 160 ఎకరాలను కబ్జా చేసి ఓ విలాసవంతమైన రిసార్ట్, ప్యాలెస్ సువిశాలమైన పార్క్, స్విమ్మింగ్ పూల్, గుర్రపు స్వారీ కోసం రేసు కోర్స్ తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ద్వారా నీళ్లు సరఫరా అయ్యేలా అనుమతులు కూడా తెచ్చుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా జగనన్న లే అవుట్ ఏర్పాటు కోసం పలు గ్రామాల్లో తక్కువ ధరకు ఎకరాలకు ఎకరాలు భూమిని కొనుగోలు చేసి అదే భూమిని తిరిగి ప్రభుత్వానికి అత్యధిక ధరకు విక్రయించారన్న ఆరోపణలకు కొదవలేదు. ఇలాంటివి ఒకటా రెండా.. మూడా నాలుగా... చెప్పుకుంటూ పోతే చేంతాడంత.. వినుకొంటు పోతే భారతమంతా... మంత్రి ఉషశ్రీ చరణ్ అవినీతి బాగోతం ఉందని పెనుగొండ నియోజకవర్గం ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటుండడం గమనార్హం.





# మహిళలు స్వయం శక్తిగా ఎదగాలన్నది చంద్రబాబు లక్ష్యం

### మహిళా శక్తి పేరుతో ఆరు పథకాలు

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :**

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హయాంలో మహిళాభివృద్ధి సాధ్యమైందని డ్వాక్రా సంఘా లను ప్రవేశ పెట్టారని తద్వారా ఆర్థిక స్వలంబన దిశగా మహిళల ముందు కెళ్లారని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణంలోని ఫంక్షన్ హాల్ నందు మహి ళలతో ఆత్మీయ సమా వేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాట్లాడుతూ మహిళలు స్వ యం శక్తిగా ఎదగా లన్నదే చంద్రబాబు లక్ష్యమని అందులో భాగంగా మహిళా శక్తి పేరుతో మహిళలకు ఆరు పథకాలు ప్రారంభించబోతున్నా రని చెప్పారు. త్వరలో జరిగే ఎన్నికల్ల అనంతరం జూన్ 4న ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతుందని అధికారంలోకి రాగానే మహిళల కు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామన్నారు. ఐదు సంవత్సరాల జగన్మో హన్ రెడ్డి పాలనలో అమ్మఒడి కింద కేవలం కుటుంబంలో ఒక్కరికీ 13500 ఇచ్చి మిగతా పిల్లల ను నిలివునా ముంచే సారని విమర్శించారు. జూన్ 4న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చంద్రబాబు ముఖ్య మంత్రిగా వర్గాలు చేపట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆలోచన చేసి అధికారంలోకి రాగానే కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద 15000 చొప్పున అందజేస్తా మన్నారు. గతంలో 600 ఉన్న వంట గ్యాసు ప్రస్తుతం 1200 చేసిన ఘనత జగన్ కి దక్కుతుందన్నారు. గతంలో టిడిపి అధికా రంలోకి వచ్చిన వెంటనే 200 పెన్షన్ ను 2000 చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం 2000 నుంచి 3000 పెన్షన్ అందజేయడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3000 పెన్షన్ 4000 పెంచి పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఏప్రిల్ ,మే , తో కలిపి 7000 రూపాయలు వృద్ధులకు అందజే స్తామని తెలిపారు. చంద్రబాబు మహి ళలను ఆర్థికంగా అభి వృద్ధి చేయాలని ఉద్దేశంతో ఖర్చు తగ్గిం చి కుటుంబాల ఆదా యం పెంచాలనే సంకల్పంతో పనిచేస్తా రన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు పూజిత ప్రయాణం సౌకర్యం కల్పించ బోతున్నామన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా సాగాలంటే చంద్ర బాబు తోనే సాధ్య మవుతుందన్నారు. ఎన్డీఏ కూటమి అధి కారంలోకి వచ్చిన వెంటనే అందించే పథ కాలన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించి ప్రతి ఒక్కరు టిడిపికి ఓటు వేసే విధంగా కృషి చేయాలని సూచిం చారు. గత ఎన్నికల్లో సమయంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు చేస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి రాగానే కుటుంబాలను చిన్న విన్నం చేసే విధంగా నకిలీ మద్యం సరఫరా చేస్తూ తద్వారా వేల కోట్లు దండుకొని ప్రజల ప్రాణాలు సైతం కోల్పోయారని ఎంతోమంది అక్కా చెల్లెమ్మ తాళిబొట్లు తెంచేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మహి ళల ఆర్థిక అభివృద్ధిగా ముందుకు సాగాలంటే చంద్రబాబుతోనే సాధ్య మని వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్ సావిత్రమ్మ, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, గంగ రత్నమ్మ, మహిళా నాయకు రాలు తదితరులు పాల్గొన్నారు.





# జన సునామీగా కళ్యాణదుర్గం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉంటుందని పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్ని ముగిస్తాయని తెలిపారు. చంద్రబాబు చరిత్ర మొత్తం ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు. ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని తెలియజేశారు. మేనిఫెస్టోను రూపొందించడం దానిని మాయం చేయడంలో చంద్రబాబు దిట్ట అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టడమేనని గుర్తు పెట్టుకోండి అని హెచ్చరించారు. 59 నెలల్లో మీ బిడ్డ రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలను నేరుగా బటన్ నొక్కి ప్రతి అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు జమా చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలు వివక్షకు తావు లేకుండా వాటిని అందించిన ఘనత ఈ ప్రభుత్వాన్నిదని తెలిపారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చామని సగర్వంగా చెబుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఏనాడు కూడా ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడలేదని గుర్తు చేశారు. గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా అంటూ ప్రజలను ప్రశ్నించారు. రెండు లక్షల 31 వేల ఉద్యోగాలను కల్పించామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మేనిఫెస్టోలో చెప్పని వాటిని కూడా ప్రజలకు అందించిన ఘనత ఈ ప్రభుత్వాన్నిదని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి పాలన అంటే అర్థం చెప్పిన పాలన తమదని ఆయన స్పష్టం చేశారు. అబద్ధాలు చెప్పి మోసం చేసే వ్యక్తిత్వం తనది కాదని మేనిఫెస్టోను రూపొందించి చెత్తబుట్టలో వేసే పార్టీ తమది కాదని తెలియజేశారు. ఇచ్చిన హామీలను 59 నెలల్లోనే పూర్తి చేసామన్నారు. ప్రజలు ఆలోచన చేయండి ప్రజల కోసం ప్రజా సంక్షేమానికి కోసం పాటు పాడుతున్న ప్రభుత్వం తమదని గుర్తుంచుకోవాలి అన్నారు. నాడు నేడుతో బాగుపడిన పాఠశాలలు, పాఠశాలల రూపురేఖలను పూర్తిగా మార్చేశామన్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థి చేతిలో ట్యాబ్ కనిపిస్తుందన్నారు. మూడవ తరగతి నుంచి టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను ప్రవేశపెట్టి ప్రపంచ స్థాయి విద్యార్థుల తో పోటీపడే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పాఠశాలల్లో డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేసి పాఠశాలలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలుగా తీర్చిదిద్దిన ఘనత ఈ ప్రభుత్వాన్నిదని స్పష్టం చేశారు.



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తును మార్చే ఎన్నికలు కాబట్టి ఆలోచన చేయండి అంటూ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా తలారి రంగయ్య, ఎంపీగా మాలగుండ్ల శంకర్ నారాయణ కు అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఆదరించాలని పిలుపునిచ్చారు.

## 12, 13 తేదీల్లో పత్రికా ప్రకటనలపై
# అభ్యర్థులు ముందస్తు అనుమతి తీసుకోవాలి

**– జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు**



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఈ నెల 12,13 తేదీలలో పోలింగు రోజు, పోలింగు కు ముందు రోజు పత్రికలలో వేసే ప్రకటనలకు పోటీ చేసే అభ్యర్థులు రెండు రోజుల ముందుగా ఎం.సి.ఎం.సి. ధృవీకరణ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ పత్రికల యాజమాన్యాలు కూడా సదరు ఎం.సి. ఎం.సి. ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికలలో రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని కోరారు.

## నాడు నేడు ద్వారా జగన్
# పాఠశాలల రూపురేఖలు మార్చాడు

**– ఎస్టీ కమిషన్ మెంబర్ శంకర్ నాయక్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా రాష్ట్రంలో పాఠశాలల రూపురేఖలు మార్చాడని ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ సంక్షేమమే కాకుండా విద్య వ్యాపారం అవుతున్న తరుణంలో జగన్మోహన్ రెడ్డి విద్యను పేదలకు దగ్గరకు తీసుకురావాలన్న ఆశయంతో వందల కోట్లు ఖర్చు చేసి నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చాడన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బట్టలతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. గత ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు 650 హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేకపోయారని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తిరిగి ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. పేదవాడి ఆకలిని తీర్చే ప్రభుత్వం కావాలా, ధనవంతులకు అండగా ఉండే ప్రభుత్వం కావాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఆలోచించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయరాం నాయక్, వైకాపా నాయకులు శ్రీనివాస్ నాయక్, కౌన్సిలర్ పరశురాం నాయక్, ఎంపీటీసీ లు నాగే నాయక్, సరస్వతి , మండల కన్వీనర్ ఆనంద్ నాయక్, మల్లికార్జున నాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి..

**– జై భారత్ నేషనల్ పార్టీ అనంతపురం అర్బన్ అభ్యర్థి ఆకుల రాఘవేంద్ర**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంత నగర ప్రజలు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకా శం కల్పిస్తే.... నగర రూపురేఖలు మార్చి అభివృద్ధి పథం లో నడిపిస్తానని జై భారత్ నేషనల్ పార్టీ అనంతపురం అర్బన్ అభ్యర్థి ఆకుల రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. గురువారం నగరంలోని పలు విధులు, డివిజన్లల్లో ఆకుల రాఘవేంద్ర తన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా బాండు పేపర్పై విడుదల చేసిన లోకల్ మేనిఫెస్టోను నగర ప్రజలకు, ఉద్యోగులు, యువతకు, మహిళలకు, పెన్షనర్లకు వివరించారు. నన్ను నమ్మి ఓటు వేసి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తరువాత ఎలాంటి సమస్యనైనా పరిష్కరించకపోతే బాండు పేపర్ తీసుకువచ్చి నన్ను నిలదీయండి ప్రశ్నించారు. అవసరమైతే కోర్టుకు వెళ్లవచ్చునని ఆకుల రాఘవేంద్ర ప్రజలకు తెలియజేశారు. నేను 20 ఏళ్లుగా విద్యార్థి, యువజన, ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు విజయాలు సాధించానని తెలిపారు. అనంత నగర అభివృద్ధి, ప్రజా సమస్యలపై నాకు స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. అనంతపురాన్ని సుందర నగరంగా మారుస్తామని, అనంతరం రోడ్ల సమస్యలు, డ్రైనేజీ సమస్య డంపు యార్డ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. అనంతపురం జిల్లాలో ఫార్మా ఇండస్ట్రియల్ ఐటి హబ్గా మార్చి అనంతపురంకి రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# లేని రోగులను పరామర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి!

**– కూలిన పది రోజులకు పరిశీలించిన వైనం – ఇదేమి విడ్డూరం అంటూ విమర్శలు – కంటి తుడుపు చర్యేనా?**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న లెప్రసీ వార్డులో హడావుడిచేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి. లేని రోగులను పరామర్శించినట్లు పత్రిక ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకున్న అధికార యంత్రాంగం. రోగులు లేని చోట ఎలా పరామర్శించారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా సంఘటన జరిగిన పది రోజుల తర్వాత పరామర్శించేందుకు సంఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్ద సంఖ్యలో సంఘటన చోటు చేసుకున్న నేపథ్యంలో కనీస అవగాహన బాధ్యత మరచి పది రోజుల తర్వాత సంఘటన స్థలాన్ని పరిశీలించడం ఏంటని పెద్ద ఎత్తున ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం మొద్దు నిద్రను విడదా అంటూ విమర్శిస్తున్నారు. లెప్రసీ వార్డులో పదుల సంఖ్యలో సిబ్బందిని నియమించి చోద్యం చూస్తున్న వైనం పై ఆ శాఖ అధికారులు సైతం తీవ్రంగా మండిపడుతున్నారు. వివిధ ప్రాంతాలలో సిబ్బంది లేక తీవ్ర అవస్థలు పడుతుంటే జిల్లా కేంద్రంలోని లెప్రసీ వార్డుకు పదుల సంఖ్యలో సిబ్బందిని ఎలా నియమించారంటూ పెద్ద ఎత్తున విమర్శిస్తు న్నారు. దీనిని అధికారులు తమ స్వార్థ ప్రయోజనాలతో మామూళ్ల మత్తులో తోగు తూ అక్కడి సిబ్బందిని ఉంచారని ఆరోపిస్తున్నారు. సంఘటన జరిగిన పది రోజుల తర్వాత కంటి తుడుపు చర్యలో భాగంగా అధికారులు తూతూ మంత్రంగా వచ్చి అక్కడ ఉన్న రోగులను పరామర్శించారు అనడం దౌర్భాగ్యం అని విమర్శిస్తున్నారు. అధికా రుల మొద్దు నిద్రను వీడాలని పలువురు కోరుతున్నారు. కనీసం వారికి వైద్య సేవలు చేయకుండా నెలకు ఒకసారి మందులను అందించే కేంద్రానికి పదుల సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేయడంపై ఉద్యోగులు తీవ్రంగా మండిపడుతున్నారు. కేవలం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కు సంబంధించిన ఉన్నతాధికారులు వారితో లోపాయ కార్యవర్గం చేసుకొని ఈ వ్యవహారాన్ని ముం దుండి నడిపిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అక్కడ పనిచేసే వారిని అవసరం ఉన్నచోటికి మార్చాలని కోరుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు.

# కురుబ కుల బాంధవులు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకండి

**– తెలుగుదేశం పార్టీతోనే కురుబల అభివృద్ధి సాధ్యం – ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు బాలకృష్ణ – పార్థసారథి**





హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక నియోజకవర్గంలోని కురుబ కులస్తులు తెలుగుదేశం పార్టీకి పూర్తి మద్దతు పలకాలని అదే విధంగా పార్లమెంటు పరిధిలో ఉన్న కురుబ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎంపీ పార్థసారథికి మద్దతు పలికి అఖండ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి కోరారు. గురువారం స్థానిక జెవిఎస్ కళ్యాణ మండపంలో జరిగిన కురుబల ఆత్మీయ సమావేశానికి హిందూపురం పార్లమెంటు పరిధిలోని కురుబ కుల బాంధవులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలనే ప్రతి ఒక్క కురుబ కులస్తు లు తీర్మానించి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా నందమూరి బాల కృష్ణ మాట్లాడుతూ 1983 నుండి తెలుగు దేశం పార్టీ స్థాపించినప్పటి నుండి కురబ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తెలుగుదేశానికి మద్దతు పలుకుతున్నారని అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నమ్మకానికి మారుపెరుగా కులబ కులస్తులు నిలబడతారని ఆ మాట ప్రకారం తెలుగు దేశం పార్టీకి మద్దతు పలికి తమ అమూల్య మైన రెండు ఓట్లను ఎమ్మెల్యే అభ్యర్థికి ఒకటి, ఎంపీ అభ్యర్థికి ఒకటి, రెండు ఓట్లను సైకిల్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజార్టీ రావడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కురుబ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణకు కమ్మడి బహుకరించి గొర్రె పిల్లను జ్ఞాపకగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలుమత కురుబ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# పులమతిలో టిడిపి ఇంటింటా ఎన్నికల ప్రచారం



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పులమతి గ్రామంలో గురువారం నాడు ఉదయం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈనెల 13న జరగబోయే ఎన్నికలలో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ,ఎంపీ అభ్యర్థి బి. కె పార్థసారథి లకు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మైనారిటీ ప్రధాన కార్యదర్శి బాబావలి, నాయకులు అశ్వర్థ నారాయణ ,టి శ్రీనివాసులు, బి.టి. రామంజి, ఇబ్రహీం సాబ్, బి.మంజునాథ్, టి .మంజునాథ్ , జెసిబి అభి, టి హనుమంతు, ఉదయ్, శీనా, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాసొంత మండలంలో రికార్డ్ స్థాయి మెజార్టీ : పరిటాల తేజశ్వి

**-ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న పరిటాల కోడళ్లు**



**రామగిరి మేజర్ న్యూస్:** మేము భారీ మెజార్టీ సాధిస్తామని పరిటాల జ్ఞాన అంటే.. మా సొంత మండలం రామగిరిలో రికార్డు స్థాయిలో మెజార్టీ ఉంటుందని పరిటాల తేజశ్వి అంటున్నారు. ఎన్నికల ప్రచారంలో పరిటాల కోడళ్లు దూకుడుగా వెళ్తున్నారు. ముఖ్యంగా మండల కేంద్రాల్లో ప్రచారాలు నిర్వహిస్తూ..పార్టీలో జోష్ నింపుతున్నారు. పరిటాల రవి పెద్ద కోడలు పరిటాల జ్ఞాన ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించగా.. చిన్న కోడలు పరిటాల తేజశ్వి వారి సొంత మండలం రామగిరి మండల కేంద్రంలో ప్రచారం చేపట్టారు. మండల కేంద్రాల్లో సమావేశాలు, ఇంటింటా ప్రచారం చేశారు. కూటమి మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి.. ఈ పథకాల గురించి మీకు తెలుసా అని ఆరా తీశారు. కొందరు మహిళలు పథకాలు పేర్లు చెబుతూ.. జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. ఈ ప్రచారంలో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల జ్ఞాన మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో మా అత్తమ్మ పరిటాల సునీత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని.. వాటిని చూసి ప్రజలు ఓటు వేయాలన్నారు. అలాగే రామగిరి మండలంలో ఎప్పుడూ లేని విధంగా టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని పరిటాల తేజశ్వి అన్నారు. మీ ప్రాంతంలో ఎవరు అభివృద్ధి చేశారు.. ఎవరు మీకు సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందిస్తారన్నది గమనించి ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ సుధాకర్ మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు టీఎన్సి రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్స్ సీనా గుర్రం శ్రీనివాసులు వై సురేష్ పూజారి అక్కులప్ప బోయ తిరుపలప. తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పక వినియోగించుకోండి

**- సిపిఐ, సిపిఎం నాయకులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరంలో చేనేత పరిశ్రమలు కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం సిపిఎం, సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరులతో సిపిమ్, ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు, సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేడు చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని చేనేత కార్మికులకు కనీస వేతనము లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా చేనేత కార్మికులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతూ మరోపక్క భవన కార్మికులుగా ఆటో కార్మికులుగా ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా చేనేత పరిశ్రమలు కుదురుకోవడానికి పవర్ లూమ్స్ ధర్మవరం జోన్లోకి రావడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడడం దారుణమని తెలిపారు. ఇప్పటికే ఒకపక్క అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అనేక రూపాల్లో సంక్షేమాలు అభివృద్ధిలో మాట్లాడుకుంటున్నారు తప్ప, చేనేత కార్మికుల్ని ఏ విధంగా కాపాడాలని ఏ ఒక్కరు కూడా మాట్లాడే పరిస్థితి కనపడటం లేదని తెలిపారు. కావున ఈనెల 13వ తేదీన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి రవి కుమార్, సహాయ కార్యదర్శి రమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు ఎప్పటికప్పుడు

# వైద్య చికిత్సలు పొందాలి

**- డాక్టర్ దిలీప్ కుమార్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : గర్భవతులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో/ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య చికిత్సలు పొందాలని డాక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం వారు దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎం ఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు వివిధ పరీక్షలను వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హెచ్బి, బిపి, షుగర్, వీడిఆర్ఎల్, హెచ్బిఎస్, ఎజి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు పోషణ గురించి కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అవధూత మాదన్న ట్రస్ట్ వారిచే ఉచిత బోధన సౌకర్యమును వారు కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ దిలీప్ కుమార్ అవధూత మాదన్న ట్రస్ట్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జై తున్బి, ఎమ్మెల్యే హెచ్ పి జ్యోతి, జై దుర్గ, పుష్ప, చరణ్య, అనిత, ఏఎన్ఎంలు నీరజాక్షి, శ్యామల, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి మాజీ వైస్ చైర్మన్

## మృతి పట్ల పలువురు సంతాపం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఆఫీస్ టిడిపి మాజీ వైస్ చైర్మన్ లడ్డు బాబు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు తోపాటు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని, ఇంటికి వచ్చి తమ సంతాపాన్ని తెలిపారు. ఆనాడు వైస్ చైర్మన్గా పట్టణ ప్రజలకు చేసిన సేవలను వివరించారు. లడ్డు బాబు మృతి బాధాకరమని, ఆయన ఆశయ సాధనాలకు కృషి చేయాలని తెలిపారు.



## రామ్మూర్తి నాయుడు

## ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరిక



**రామగిరి మేజర్ న్యూస్:** మండలం నసనకోట పంచా యతీ కొత్తగేరీ గ్రామానికి చెందిన 4 కుటుంబాలు, మాదాపురం గ్రామానికి చెందిన 2 కుటుం బాల వైసిపి నాయకులు వైసీపి వీడి తెలుగుదేశంలో చేరడమై నది.వీరందరికీ రామ్మూర్తి నాయుడు పార్టీ కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, తెలుగు యూత్ అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మాదాపురంశంకర, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకట రాముడు, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ శివానంద, నరేంద్ర, రమణ, ముక్తేశ్వర, చెరుకూరి రవి, సత్యనారాయణ, ఎస్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో గురువారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణములో వివిధ కాలనీలలో నివసిస్తున్న వారితో పార్టీ కార్యాలయంలో సమావేశం కావడం జరిగినది. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, కార్పొరేట్ కంపెనీల ఎజెండాను అమలు పరుస్తుండడంతో దేశంలో లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడినది. దీనివలన ప్రజలు ప్రాథమిక హక్కులు జీవించే హక్కుకు తీవ్ర విఘాతం ఏర్పడినది. అణగారిన ప్రజలకు ఉన్న రిజర్వేషన్లు కూడా తొలగించే ప్రమాదం ఏర్పడినది. దేశంలో హిందూ ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టించడం విద్వేష పూరిత ప్రసంగాలు చేయడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఉద్యోగులను కార్మికులను విధుల నుండి తొలగిస్తుండడంతో వారి కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. మోడీ షా పరిపాలనంత కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారు వర్గాలకు సంపన్నులకు ఊడిగం చేస్తూ వీరి విధానాలను వ్యతిరేకిస్తున్న వారి మీద అణిచివేత చర్యలను చేపడుతూ ఫాసిస్ట్ పరిపాలనను కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మోడీ బిజెపి విధానాలతో ఏకీభవిస్తున్నానని ప్రత్యేక హోదా విషయంలో మాత్రమే రెండు పార్టీల మధ్య భిన్నభిప్రాయాలు వచ్చి విడిపోవడం జరిగిందని తెలుపుతున్నారు. జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ రెండు పార్టీల విధానాలను ఏకీభవిస్తున్నామని తెలుపుతున్నారు. బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీల విధానాలన్నీ హిందూ మతోన్మాదం కార్పొరేట్ కంపెనీల ఎజెండానే ఉన్నది అందువల్లనే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించాలి, జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఓడించాలని ప్రజలకు పిలుపునిస్తున్నామన్నారు. అనంతనం ఐఎఫ్టియు నాయకులు రఘునాథ్ రెడ్డి, సత్తార్, జిలాన్, పిఓడబ్ల్యూ నియోజకవర్గ కార్యదర్శి ఆశాబీ, మాబూనీ మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భాష, గోపి, రాందాస్, నారాయణ, రఘు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నా ఒక్క ఓటే కదా అనుకోవద్దు..

**-ఓటు వేయడానికి అందరూ కలిసి సిద్ధంగా ఉండండి**

**-పీడీ.ఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కొందరు ఓటు వేసేందుకు ఆసక్తి చూపరు. నా ఒక్క ఓటే కదా.. వేయకపోతే ఏమవుతుందిలే అనుకుంటారు. కానీ ఆ ఒక్క ఓటే అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించగలదు. అనర్హులు ప్రజా ప్రతినిధులుగా అందల మెక్కుతారు. ఓటు వేయకుంటే ప్రశ్నించే తత్వం కోల్పోతారు. ధైర్యంగా ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులతో పోరాడలేరు. ఓటు వేయకపోతే ప్రశ్నించే హక్కు కోల్పోయినట్లే, అభ్యర్థుల పనితీరు నచ్చకపోతే నోటాకు ఓటు వేయొచ్చు. అందరూ బాధ్యత తో ఓటు వేయాలి, ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు.

## అభివృద్ధికి ఓటేయండి.. టిడిపిని గెలిపించండి..

**– ప్రజల కష్టాలు తెలిసిన నేత కందికుంట**

**– సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ఎద్దుల అంజనప్ప**

నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని నిరుపేదలు జగనన్న నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచారని ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పు లపాలు చేసి అభివృ ద్ధిని భూస్థాపితం చేశారని, వైఎస్ఆర్సిపి సర్కార్లను గద్దె దించేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేయాలని ప్రజలు ఆర్థిక స్థితిగతులు మారాలంటే తిరిగి టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఎద్దుల అంజనప్ప పేర్కొన్నారు. గురువారం మండలంలోని కమ్మవారిపల్లి, ఇనుముల వారిపల్లి పులిమి వాండ్లపల్లి , పత్రవాండ్లపల్లి, కుంట్ల పల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అని ఈనెల 13న జరిగే పోలింగ్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో దాదెం రాజశేఖరరెడ్డి, మలకా దామోదర్ రెడ్డి, మల్లిరెడ్డి, మండెం రాజశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, గంగులప్ప , నరేంద్ర రావు, బాబురావు, కాంభో జిరావు, ఆదెప్ప, నాయకులు పాల్గొన్నారు

## గర్భవతులకు వైద్య పరీక్షలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ముందస్తుగా అవగా హన కలిగి ఉండి గర్భవతుల హై రిస్క్ పరిస్థి తులను నివా రించగలిగితే సాధా రణ ప్రసవాలతో ఆరోగ్య వంతమైన పిల్లలను సంతానంగా పొంద వచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భాను ప్రకాష్ పేర్కొన్నారు. ఈరోజు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారీ రివాజుగా నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం నందు ఆయన పాల్గొంటూ ప్రసంగించారు. ఐరన్, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తో పోష కాహార ప్రాము ఖ్యత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వాతావరణ అనుకూ లంగా వ్యాప్తి చెందే వ్యాధుల నివారణ, క్రమం తప్పకుండా గర్భవతి పరీక్షలు, ప్రసవ ప్రణా ళిక, ఆసుపత్రి ప్రసవం ప్రాముఖ్యత, ప్రభుత్వ ఆరోగ్య ప్రోత్సాహక పథకాల వినియో గం తదితర విషయాల గురించి బోధించారు. ఈ కార్యక్రమం నకు హాజరైన 61 మంది గర్భవతులలో 19 మంది ని హై రిస్క్ వారిగా గుర్తించి అవసర అత్యవసర చికిత్స అందించి 13 మందికి ఉచిత స్కానింగ్, మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుప త్రి సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో 1680 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు..

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సెబ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు 1680 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఉదయం జిల్లా అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు ఆదేశాల మేరకు పట్టణంలోని చిత్రావతి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ ఆటో నందు ముగ్గురు వ్యక్తులు 35 బాక్సులలో మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్టు సీఐ కన్నయ్య పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కోమ్ము శంకర్రావు, నంద్యాలకు చెందిన నరసింహుడు, పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనమలపల్లి గ్రామానికి చెందిన పవన్ కుమార్ అనే వ్యక్తి వీటిని తరలిస్తుండగా వారిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. సీఐ కన్నయ్య ఆధ్వర్యంలో మరో సిఐ మోహన్ రెడ్డి, ఎస్సై రమణారెడ్డి, సిబ్బంది రామాంజనేయులు, రంగనాయకులు, నాగభూషణం, బషీరున్ తో కలిసి దాడులు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న మద్యం ను స్వాధీనం చేసుకుందామన్నారు.



# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీని గెలిపించండి..

**– చంద్రబాబు వస్తే పథకాలన్నీ ఆపేస్తారు..– వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం డాక్టర్ బత్తల హరిప్రసాద్ విస్తృత ప్రచారం**

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి కోసం 33 సంక్షేమ పథకాలను అమలు చేశారని వాటి ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందారని వైఎస్ ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కుమ్మర వాండ్లపల్లి పంచాయతీలో డాక్టర్ బత్తల హరిప్రసాద్ విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోతో పాటు.. బ్యాలెట్ నమూనా పత్రాలను చూపుతూ.. ఓటును ఎలా వేయాలో ప్రజలకు వివరిస్తూ.. ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈనెల 13న జరిగే పోలింగ్లో కదిరి వైసిపి అభ్యర్థిగా బిఎస్ మక్బుల్ అహ్మద్, హిందూపురం పార్లమెంటు ఎంపీ అభ్యర్థిని శాంతమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ఓటర్లకు చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. జగనన్న ఆసరా, అమ్మఒడి, చేదోడు, ఈ బీసీ నేస్తం జగనన్నతోడు, కళ్యాణ మస్తు, షాది ముబారక్, కాపు నేస్తం, లా నేస్తం, నేతన్న లకు చేయూత, రైతు భరోసా, వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ చేయూత ఇలా నాలుగు కోట్ల మందికి పైగా సంక్షేమ పథకాలకి సంబంధించి డిబిడి ద్వారా నేరుగా వారి ఖాతా లోకి నగదు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి సృష్టించిన సంక్షేమ విప్లవాన్ని ఇలాగే కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా



రు. ఈ నెల 13న జరిగే పోలింగ్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే 175 పిలుపునిచ్చారని ఆ నినాదాన్ని మనం నిజం చేద్దామని ఆయన కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. అంతేకాకుండా టిడిపి నాయకులు డబ్బుతో ఓటర్లను ప్రలోబాలకు గుర్తిస్తున్నారని ప్రజలు ఇలాంటి వాటిని తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్రెడ్డి పాలన మరింత మెరుగ్గా ఉండాలన్న ఉద్దేశంతో మరింతగా సంక్షేమ పథకాల మేనిఫెస్టోను ప్రకటించారని తెలిపారు. విషయాన్ని ప్రజలంతా గమనించి వైసిపిని గెలిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో తాత్కాలిక ఉద్యోగి మృతి

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో ఉదయం ట్రాన్స్ కో తాత్కాలిక ఉద్యోగి కంబదపల్లి గ్రామానికి చెందిన వక్కలిగ కులం పెట్టిగప్ప కుమారుడు శ్రీనివాస్ (49) విద్యుత్ ఘాతంతో గురువారం మృతి చెందాడు. ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎగ్జి ఫీజు వేయడానికి స్తంభం పైకెక్కిన శ్రీనివాస్ పనులు చేసేందుకు తీగలు పట్టుకోగా విద్యుత్ ఘాతానికి గురై స్తంభం పైనే మృతి చెందాడు. ఆలూ డి పంచాయతీ లైన్ మాన్ మంజునాథ్ వద్ద సుమారు 4 ఏళ్లుగా తాత్కాలిక ఉద్యోగిగా శ్రీనివాస్ పని చేస్తున్నాడు. గురువారం ఉదయం 8:30 గంటల సమయంలో ఉగ్రప్ప పొలంలో 11కె.వి లైన్ ఎగ్జి ఫీజు పోయిందని నరసింహ రాజు అతనిని పిలవగా సంబంధిత లైన్మెన్ మంజునాథ్ ను అడిగి ఎల్సి తీసుకొని శ్రీనివాస్ స్తంభం ఎక్కి తీగలను పట్టుకోగా విద్యుత్ ఘాతానికి గురై శ్రీనివాస్ అక్కడే మృతి చెందాడు. పి. బ్యా డిగెర పీడర్ పరిధిలో సదరు లైన్మెన్ మంజునాథ్ ఎల్ సి కావాలని మరొక లైన్మెన్ ఈరే గౌడును ఫోన్లో సంప్రదించగా టీ.ఈరే గౌడ్ లైన్మెన్ నాకు ఇదివరకే ఎల్ సి తీసుకున్నానని పి. బ్యాడిగెర విద్యుత్ సబ్ స్టేషన్ లో మూడు జంపర్ లు తీసేసినట్లు ఈరే గౌడ తెలిపాడు. అదే సమయంలోనే ఈరే గౌడ్ లైన్ మాన్ ఎల్సీ తీసుకొని మరొక స్తంభం వద్ద ఎగ్జి ఫీజు వేయించి లైన్మెన్ మంజునాథకు కూడా ఎల్సి ఇచ్చిన విషయాన్ని మరిచిపోయి తన పని అయిందని ఎల్సి రిటర్న్ చేయాలని విద్యుత్ సరఫరా చేయాలని షిఫ్ట్ ఆపరేటర్ కు తెలిపాడు. లైన్మెన్ మంజునాథ్ కి ఇచ్చిన ఎల్సి మరచిపోవడంతో ఎగ్జి ఫీజు వేయడానికి స్తంభం పైకి ఎక్కిన శ్రీనివాస్కు ఉన్నపలంగా విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.



విద్యుత్ లైన్ మ్యాన్లు టి. ఈరే గౌడ, మంజునాథ్ లు చేసిన తప్పిదం వల్లే బాధ్యతా రహితంగా విధులు నిర్లక్ష్యం చేయడంతోనే ప్రమాదం జరిగిందని ఏఈ చాంద్ బాషా తెలిపాడు.

**బంధువుల ఆగ్రహం:** ట్రాన్స్కో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని శ్రీనివాస్ బంధువులు శాపనార్థాలు పెట్టారు. విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ సి రిటర్న్ చేయటం వల్లే ప్రమాదం జరిగిందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మడకశిర సీఐ రాజ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు నలుగురు విద్యుత్ అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరాజు:** ఆలూడి గ్రామంలో విద్యుత్ ఘాతంలో మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబాన్ని రొళ్ళ జడ్పిటిసి, మడకశిర అసెంబ్లీ ఇన్చార్జ్ అనంతరాజు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య ఉమాదేవి కుమారులు వన్నేష్, నగేష్, వసంత కుమార్ లు కన్నీరు మున్నీరయ్యారు. బాధిత కుటుంబాన్ని పార్టీ పరంగా ఆర్థికంగా ఆదుకుంటామని అనంతరాజు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## రోడ్ షోకి తరలిన మండల టిడిపి నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి లోని సత్య మ్మ సర్కిల్ నందు గురువారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఎన్డీఏ కూటమి రోడ్ షో బైక్ ర్యాలీ కార్యక్రమానికి టిడిపి నాయకులు మండలం నుంచి బైక్ ర్యాలీ చేపట్టి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో గెలుపొందిన ఖాయమని నాయ కులు దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పొట్టి నాగభూషణం నాయుడు, డాక్టర్ హనుమంత రెడ్డి, గడ్డం కృష్ణ తేజ రాయల్, జయప్ప మంజునాథ రెడ్డి, హనుమంత రెడ్డి, మహేంద్ర నాయక్, శ్రీనాథ్, రవికుమార్, నరసింహులు, ప్రతాప్, శివ, బావా ఫక్రుద్దీన్, షేక్షావలి, నరసిం హులు, బిజెపి, జనసేన నాయకులు ఉన్నారు.



## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి

లేపాక్షి మేజర్ న్యూస్:– మండల పరిధిలోని మానేపల్లి గ్రామపంచాయతీ వెంకటాపురం గ్రామంలో గురువారం నాడు బిజెపి హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్



ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ మాట్లాడుతూ ప్రజలందరూ అభివృద్ధి వైపే మీ ఓటు వినియోగిం చుకోవాలని ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి బి.కే.పార్థసారథి , ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేడం వరప్రసాద్, సీనియర్ నాయకులు దివాకర్ నాయుడు ,లక్ష్మీనారాయణ, అసెంబ్లీ విశ్వకర్మ కోఆర్డినేటర్ కెవెల్ బద్రి, వార్డ్ మెంబర్ వెంకటరామిరెడ్డి, నాగేంద్రబాబు, కోడిపల్లి నాగరాజు, లేపాక్షి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 4న ఎవరు తొడకొడతారో.. ఎవరు మీసం తిప్పుతారో చూద్దాం..

- అప్పటి వరకు కార్యకర్తలెవరూ ఆవేశాలకులోను కావద్దు
- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి జానెడు రోడ్డు వేశాడా..ఒక్క చెరువైనా నింపాడా?
- వైసీపీ నాయకులు ప్రకాష్ రెడ్డి చొక్కా పట్టుకుని నిలదీయాలి
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఈ ఐదేళ్లలో ఒక్క చెరువుకు కూడా నీరు ఇవ్వకుండా.. జానెడు రోడ్డు వేయకుండా పాలన సాగించిన ప్రకాష్ రెడ్డిని వైసీపీ నాయకులే చొక్కా పట్టుకుని నిలదీయాలని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ మండల పరిధిలోని కట్టకిందపల్లి, ఎం.బి.పల్లి, ఆలమూరు, ఆకుతోటపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామానికి వచ్చిన సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల పూల వర్షం మధ్య రోడ్ షో జరిగింది. మరికొన్ని చోట్ల ఇంటింటికీ వెళ్లి కూటమి మ్యానిఫెస్టోను వివరించగా.. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. గ్రామాల్లో తన హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. ఈఐదేళ్లలో ఏం జరిగిందన్నది ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని సొంత ఆస్తులు అమ్మి గెలిపించిన నాయకులకు ఏం చేశాడో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. మీ చెరువులకు నీరు ఇచ్చాడా.. జానెడు రోడ్డు వేశాడా.. మీరే ఆలోచించుకోవాలన్నారు. మీరు ఎమ్మెల్యే చొక్కా పట్టుకుని నిలదీసి ఉంటే.. ప్రజలు కూడా హర్షించే వారన్నారు. ఎమ్మెల్యే గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా.. టీడీపీ కార్యకర్తలపై దాడులు చేయించారన్నారు. వీటిని నియంత్రించాల్సిన పోలీసులు వారికి కొమ్ముకాస్తూ.. వీడియోలు తీసి పెట్టేవారన్నారు. ఇలా డిపార్ట్ మెంట్ ను సైతం దిగజార్చి ప్రవర్తించిన పోలీసులకు కచ్చితంగా బుద్ధి



చెబుతామని హెచ్చరించారు. ఎన్నికలు వచ్చాయని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పూనకం వచ్చినోడిలా ఊగిపోతున్నాడని.. నేను కూడా ప్రకాష్ రెడ్డి కంటే గట్టిగా మాట్లాడగలనని.. ఆయన లాగా వారి స్వార్థం కోసం కార్యకర్తల్ని గొడవలకు దింపలేనన్నారు. టీడీపీ కార్యకర్తలు ఎవరూ ఆవేశాలకు లోనుకావద్దని ఆమె సూచించారు. మే 13వ తేదీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసి.. బాక్సులు స్ట్రాంగ్ రూంకి తరలించే వరకు ఎవరేమన్నా పట్టించుకోవద్దన్నారు. మన దృష్టి అంతా ఎన్నికలపైనే ఉండాలన్నారు. జూన్ 4వ తేదిన ఎవరు తొడలు కొడతారో.. ఎవరు మీసాలు తిప్పుతారో చూస్తారన్నారు.

# కందికుంటకు అడుగడుగునా బ్రహ్మరథం..

- మైనార్టీల సంక్షేమానికి పాటు పడింది.. చంద్రబాబే - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గురు వారం పట్టణంలో పలు వార్డుల్లో ఎన్నికల ప్రచా రం ముమ్మరంగా చేపట్టారు. కందికుంట వెంకటప్రసాద్ కు పట్టణ ప్రజలు అడుగడుగునా బ్రహ్మ రథం పట్టారు. ఎన్నికల ప్రచారంలో ముస్లిం, మైనార్టీలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఎన్ని కల ప్రచారంలో పట్టణంలోని పలు వార్డులకు చెందిన మైనార్టీలు కందికుంట వెంకటప్రసాద్ ఘనంగా సన్మానిం చారు. వార్డులలో ఇంటింటికి వెళుతూ వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమా లను పూర్తిస్థాయిలో వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు. మహి ళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయా ణం, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్స రాలు నిండిన మహి ళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున అందజేసే గొప్ప కార్య క్రమాలు చేపడతామని ఎన్నికల ప్రచారంలో కందికుంట వెంకట ప్రసాద్ ప్రజలకు తెలు పుతూ ముందుకు సాగారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస బాట పట్టాల్సిన దుస్థి తి రాష్ట్రంలో నెలకుందని టిడిపి అధి కారం చేపట్టిన తర్వాత పెద్ద ఎత్తున పరిశ్ర మలు తీసుకొచ్చే విధం గా చొరవ తీసుకుని ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా చంద్ర బాబు నాయుడు కృషి



చేస్తారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశము వచ్చేవ రకు నెలకు రూ.3,000 చొప్పున అందిస్తారన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. మైనార్టీల సంక్షేమానికి పాటు పడతామని వారికోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపడ తామన్నారు. మైనా ర్టీల అభివృద్ధికి పాటుపడింది చంద్ర బాబునాయుడు అని జగన్ ప్రభుత్వంలో మైనార్టీలను మోసం చేశారని వివరించారు. సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుంటారని ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్ల ను కందికుంట వెంకట ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కందికుంట వెంకట ప్రసాద్ వార్డుల్లోకి రాగానే మహిళలు, టిడిపి శ్రేణులు హారతులు పడుతూ ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్రంగా నష్టపోయా మని మరోసారి జగన్ కు ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలయితుం దని ప్రజలు తెలుపుతున్నారు. జగన్ ప్రభు త్వంలో మైనార్టీలకు సంబంధించిన 52 సంక్షేమ పథకాలను తొలగించారని, అన్ని రకాలుగా మోసపోయా మని మైనార్టీలు ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీల స్పందన చూసి టిడిపి వైపే మైనార్టీలు మొగ్గు చూపుతున్నారని స్పష్టంగా తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆప్యాయతతో ఎమ్మెల్యే సతీమణి అపర్ణ రెడ్డి ప్రచారం

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి అపర్ణ రెడ్డి ప్రచార కార్యక్రమంలో మరింతగా దూసుకు పోతున్నారు. గ్రామా లకు చేరుకొని ప్రజ లను ఆప్యాయత, అనురాగాలతో పల కరిస్తూ ప్రచార కార్య క్రమాన్ని కొన సాగిం చారు. గురువారం వైఎస్ఆర్సిపి యువ నాయకులు టిడి కృష్ణ సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో చెరువు వాండ్లపల్లి సి కొత్తపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే సతీమణి ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి ఈనెల 13న జరిగే ఎన్నికల పోలింగ్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి దుద్దుకుంట శ్రీధర్ ని మళ్లీ గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, మహిళా నాయకు రాల్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# ఓటు ఎంతో విలువైనది..

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి...
- పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును రానున్న సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి వారి యొక్క ఓటు హక్కును జిల్లా పోలీస్ కార్యాల యంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నందు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భముగా విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ యొక్క ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరు వారి యొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియ చేసినారు. ఎస్పీ వెంట ,సైబర్ సెల్ సీఐ హేమంత్ కుమార్ ,ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ అన్నారు.





## ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ప్రభుత్వాల కర్తవ్యం

**– మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం ప్రకారం పౌరులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాల కర్తవ్యమని,అందు కోసం కృషి చేయాలని జెవివి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్ తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక నగరి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జెవివి ఆఫీసులో పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో శాస్త్రీయ దృక్పథానికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతుందని ముఖ్యంగా ప్రభుత్వ వ్యవహారాలలో మతం జోక్యం మితిమీరి పోయిందని దాన్ని కట్టడి చేసి చైతన్యంతో కూడిన శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించి, ప్రజలకు మద్దతుగా నిలవాలని ఆయన అన్నారు. దేశం , రాష్ట్రంలోని ప్రజలుకు అవసరమైన అనేక అంశాలతో కూడిన విద్య,ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, నీటి వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి వాటి అభివృద్ధికి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని తెలియజేస్తూ పీపుల్స్ మేనిఫెస్టోను జనవిజ్ఞాన వేదిక రూపొందించిందని. దీన్ని ప్రజలలోకి తీసుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు ,నాయకులు గాంగేనాయక్, లక్ష్మీనారాయణ, ప్రసాద్, రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, శశికళ, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల జరుగుతున్న సందర్భంగా అనంతపురం నగరం జీసస్ నగర్ లో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ "మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు " అని ఇంటికి ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజల, ఉద్యోగుల ఓట్లు కొనడానికి రాజకీయ పార్టీలు పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తున్నాయి అని, ఈ ఫ్లెక్సీ చూసాక అయిన ప్రజల ఓట్లు డబ్బుతో కొనవచ్చు అనుకునే రాజకీయ పార్టీలలో, ఓటును డబ్బుకు అమ్ముకొనే ఓటర్లలో మార్పు రావడానికి ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేసానని అన్నారు. ఏది ఏమైనా ఉపాధ్యాయుడు పెట్టిన ఫ్లెక్సీ నెట్టింట వైరల్ గా మారింది.




## ఎస్సీ ,ఎస్టీలకు రక్షణగా నిలిచే పార్టీలనే ఎన్నుకోండి

**– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ ,ఎస్టీలకు రక్షణగా నిలిచే పార్టీకే ఓట్లు వేసి గెలిపించాలని.... భూకబ్జాదారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దుచేసిన వైసీపీ ప్రభుత్వానికి ఓట్లు వేయొద్దని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన కురుగుంట గ్రామపంచాయతీలోని వైయస్సార్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ కూటమి గెలిపించుకుం దాం... ఎస్సీ వర్గీకరణ సాధించుకుందాం అనే కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ ,ఎస్టీలకు ఎవరు రక్షణ గా రారని, మన సంఘాల ద్వారానే రక్షణ అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సభ్యుల నిధులు దారి మళ్ళించి ఒక సబ్సిడీ రుణం కూడా ఇవ్వకుండా ఈ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసింది అన్నారు. ఎస్సీ, ఎస్టీ భూములను దౌర్జనపరులు ఆన్లైన్ చేసుకొని ఆక్రమించుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని జగనన్న విదేశీ విద్య దీవెనగా మార్చి అంబేద్కర్ను అవమానించారని విమర్శించారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీలకు రక్షణ ఉండదని, సంక్షేమ పథకాలు అందవని ఆయన తెలియజేశారు.



# పోలింగ్ చివరి 72 గంటలు అత్యంత కీలకం

**– ఓటర్లు పండుగ వాతావరణంలో అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**– ప్రెస్ మీట్‌లో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం సాధారణ ఎన్నికలు – 2024 సంబంధించి పోలింగ్‌కు ముందు చివరి 72 గంటల ప్రోటోకాల్, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ లతో కలసి జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు చివరి 72 గంటలు అత్యంత కీలకమైనదన్నారు. ఓటర్లు పండుగ వాతావరణంలో, ఉత్సహంతో ముందుకు వచ్చి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోసం అత్యంత పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల పోలింగ్ కు ముందు చివరి 72 గంటలు ఏం చేయాలి, ఏం చేయకూడదు, అనుమతులపై అభ్యర్థులకు చాలా సందేహాలు వస్తాయని, ఎన్నికలవేళ జిల్లాలో ఎఫ్.ఎస్.టిలు, ఎస్.ఎస్.టిలు యాక్టివేట్ చేయడం జరిగిందని, ఆ టీంలు వాహనాల తనిఖీ చేస్తున్నారని, ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా 50 వేలకు పైబడి డబ్బు తీసుకెళుతున్నట్లయితే నగదు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 32 బ్యాంకులపై నిఘా పెట్టామని, పది లక్షల పైబడి ఏ ట్రాన్సాక్షన్ జరిగినా, లక్ష పైబడి ఏ ట్రాన్సాక్షన్ జరుగుతున్నా ఎన్నికల వ్యయ పరిశీలకులకు జాబితా ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయన్నారు. యూపీఐ పేమెంట్లపై కూడా నిఘా ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలోని నియోజకవర్గంలో నియోజకవర్గ ఓటర్ తప్ప ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉంటే బయటికి పంపించే ప్రక్రియ మొదలవుతుందన్నారు. అలాగే మ్యారేజ్ హాల్, కమ్యూనిటీ హాల్, షాదీఖానా లాంటివాటిని కూడా ట్యాప్ చేయడం జరిగిందని, ఎవరు వస్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారులాంటివన్నీ తహసిల్దార్లు పరిశీలిస్తున్నారన్నారు. ఎక్కడైనా నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందన్నారు. జిల్లాలో చాలా పగడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేయడం



జరుగుతోందన్నారు. రాత్రిపూట తనిఖీలను పెంచామని, ర్యాండమ్ గా తనిఖీలు జరుగుతుంటాయన్నారు. ఎన్నికల కోసం జిల్లా కంట్రోల్ రూమ్, నియోజకవర్గ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని, ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా వాటికి ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు. అనుమతులకు సంబంధించి పోలింగ్ వేళ 48 గంటలు సైలెన్స్ పీరియడ్ అని, ఈనెల 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఎన్నికల పోలింగ్ పూర్తి అయితే అక్కడ నుంచి 48 గంటలు ముందుకు తీసుకుంటే 11వ తేదీ సాయంత్రం 6 గంటల తర్వాత ఎటువంటి క్యాంపెయిన్, ర్యాలీలు, రోడ్ షో గానీ ఉండవని, వాటికి 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థుల వాహనాలకు ఇచ్చిన అనుమతి 6 గంటలకు మాత్రమే ఉంటుందన్నారు. ఎన్నికల కోసం కేంద్ర బలగాలు కూడా వస్తున్నాయని, పోలీస్ వారు జనరల్ లా అండ్ ఆర్డర్ చూసుకుంటే కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూము, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను విజిట్ చేస్తారన్నారు. ఎవరైనా ఎటువంటి గొడవలు చేసినా ఎనిమిది పది నిమిషాల్లోపే ఆ ప్రాంతానికి చేరుకుంటామని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ కి సంబంధించి డ్రై డే ఇప్పటికే ప్రకటించామని, పోల్ డే మరియు కౌంటింగ్ డే లను డ్రై డేగా ప్రకటించడం జరిగిందన్నారు. పోలింగ్ కు 48 గంటలు డ్రై డే ఉంటుందన్నారు. 20 లక్షల మంది ఓటర్ లకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ లు పంపిణీ చేశామన్నారు. సీ-విజిల్ యాప్ ని ప్రజలు ఉపయోగించాలని కోరారు. . జిల్లాలో వ్యయ పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి సారించామని, వాహనాల తనిఖీ మరింత పెంచామని, బ్రహ్మసముద్రం వద్ద 20 లక్షల రూపాయల నగదును బుధవారం సీజ్ చేయడం జరిగిందని, కర్ణాటక నుంచి వస్తున్న 452 లీటర్ల మద్యాన్ని కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, ఎన్నికల అబ్జర్వర్ల ఆధ్వర్యంలో డీటెయిల్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా స్వీప్ యాక్టివిటీలలో భాగంగా ఎలక్షన్ మస్కట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లాలో ఏఏ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ టర్నవుట్ తక్కువ ఉందో అక్కడ నా ఓటు.. నా బాధ్యత అంటూ స్టిక్కర్స్ ని అతికించడం జరుగుతుందని, పోలింగ్ రోజు ఓటర్లు అంతా తరలివచ్చి ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, నోడల్ అధికారులు లలితా బాయి, రఘునాథ్ రెడ్డి, బసవరాజు, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ మంగు శ్రీరామ్, విజిలెన్స్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ బాలకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 13 న రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళిక అమలు అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఐ.జి.లు, డి.ఐ.జి.లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా.

ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి, అనంతపురం రేంజి డిఐజి డా.షేముషి బాజ్పాయి, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, , డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, ఖుష్బూ కొఠారి, రఘునాథరెడ్డి, వరలక్ష్మి, మధుసూదన్, వీర్రాజు, రసూల్, నరసిం హారావు, బసవరాజు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎన్ఐసి డిఐఓ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో వైసీపీ నుండి టిడిపిలోకి 70 కుటుంబాల చేరిక

హిందూపురం మేజర్ న్యూస్ : స్థానిక నియోజకవర్గం లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో గురువారం వైసిపి నుండి టిడిపిలోకి 70 కుటుంబాలు చేరిక, ఈ సందర్భంగా టిడిపి ప్రధాన కార్యదర్శి రామాంజినమ్మ, మాజీ సర్పంచ్ నరసింహమూర్తి సమక్షంలో వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు, కురుబ గంగాధరప్ప వెంకటరమణప్ప, సూరి, వార్డ్ మెంబర్ తిమ్మప్ప, అనిల్, మోహన్ సుబ్బారాయుడు సి జి రామంజి చంద్రశేఖర్ రామంజి శీనా సిద్ధప్ప బాబు ఆనంద్ తదితరులకు టిడిపి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు, వైసిపి నుండి టిడిపిలోకి చేరిన నాయకులందరూ హిందూపురం పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కురబల సమ్మేలానికి హాజరై తమ సంపూర్ణ మద్దతు పలికారు, కొన్ని సంవత్సరాలుగా వైసీపీలో ఉన్నప్పటికీ తమకు ఏమాత్రం గుర్తింపు లేదనిన్నారు, జరగబోవు ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని తద్వారా సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో వైసీపీ నుండి టిడిపిలోకి చేరినట్లు వారు పేర్కొన్నారు





## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట గెలుపు కోసం అహ్మద్ వలి ఇంటింటా ప్రచారం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి టిడిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గెలుపు కోసం టిడిపి మైనార్టీ నాయకులు అహమ్మద్ వలి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగి స్తున్నారు. అందులో భాగంగానే గురువారం కదిరి మండలంలోని పట్నం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను ఆయన అభ్యర్థిం చారు. సందర్భంగానే అహ్మద్ వలి మాట్లా డుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరి స్తుంటే .. లేని సంతోషం కలుగు తోందని తెలిపారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు 20 సంవత్సరాలుగా అండగా ఉంటూ.. ప్రజాసేవలో ఉన్న కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే కదిరి నియోజకవర్గ సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తారని వివరించినట్లు ఆయన తెలిపారు. 13న జరిగే ఎన్నికలకు సంబంధించి కరపత్రాలు అందజేయడంతో పాటు ఓటు ఎలా వేయాలో బ్యాలెట్ నమూనా పత్రాల ద్వారా అహ్మద్ వలి ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముదిరెడ్డిపల్లిలో తెలుగుదేశం నాయకులు ఎన్నికల ప్రచారం..



హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం మేనిఫెస్టో కరపత్రాలను అందించి ఓటును అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అదేవిధంగా బావి భవతి భవితకు అభివృద్ధి బాటలు తెలుగుదేశం తోనే సాధ్యమని ప్రజలకు విన్నవించారు. హిందూపురం బాలయ్య తోని అభివృద్ధి జరిగిందని మరోసారి హిందూపురం నియోజకవర్గం నందమూరి బాలకృష్ణను ఆశీర్వదించి అకండ మెజారిటీతో గెలిపించాలని అదేవిధంగా ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథిని మెజార్టీతో గెలిపించాలని, ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను గమనించి అర్హత ఉన్న అభ్యర్థులకు ఓటు వేయాలని రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు యువతకు ఉపాధి కలగాలంటే ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని దీన్ని గమనించి రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేసి వేయించి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బండారు బాలాజీ, పామిశెట్టి శేఖర్, పల్లా కుమార్ స్వామి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు